607) సాళంగనాట / అఠాణ

ప॥ ఎందరు కలిగిన నితనిలోనే । ముందు వెనుకలను ముఖ్యుంబితడే ॥

చ॥ భవవిదూరు డాపద్బంధుడు హరి । వివరించి కొలువ వేల్పితడు ।
కవతో లక్ష్మీకాంతు డితడు । రవిశశినేత్రుడు రక్షకుడు ॥

చ॥ కలిదోషహరుడు కారుణ్యనిలయుడు । వలెనువారికి వరదుడు ।
వలపులో నగలతత్వం బితడు । సులభు డిత డరసిచూచినను ॥

చ॥ శ్రీవేంకటేశుడు చిత్తజగురుడు । యేవలజూచిన నితడే ।
గోవిందు డితని గొలిచితిమిదివో । తోవయు గంటిమి తుదకెక్కితిమి ॥